www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 320 | పేజీలు : 4 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | మంగళవారం 30-07-2024



MHR TV

www. mhrtv.com




## దేశంలో భయానక పరిస్థితులు

- పెద్ద పారిశ్రామిక వేత్తలకే ప్రోత్సాహకాలు
- చిన్న వ్యాపారులకు గడ్డు కాలం
- భారత్‌ను కమలం చక్రవ్యూహంలో బంధించారు
- కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు

బడ్జెట్ సెషన్ రెండో వారం సమావేశాల్లో సోమవారం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర బడ్జెట్ 2024పై లోక్ సభలో మాట్లాడారు. దేశంలో భయానక వాతావరణం ఉందన్నారు. పెద్ద పారిశ్రామిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించి గుత్తాధిపత్యం కట్టబెడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజం అంశాన్ని బడ్జెట్ అసలు స్పృశించనే లేదని విమర్శించారు. చిన్న వ్యాపారాలకు గడ్డు పరిస్థితులు సృష్టిస్తున్నారని, కమలం తాలూకు చక్రవ్యూహాన్ని రచించి భారత్‌ను అందులో చిక్కుకునేలా చేశారని ఎద్దేవా చేశారు. తాజా బడ్జెట్‌తో సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఉపశమనం లభించలేదని పేర్కొన్నారు.

- న్యూఢిల్లీ జూలై 29

# నేడు రెండో విడుత..



- లక్షన్నర లోపు రుణాలు మాఫీ
- రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు
- అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇప్పటికే మొదటి విడుత రూ.లక్ష మాఫీ
- మూడో విడుతలో మొత్తం రెండు లక్షలు..
- ఆగస్టు15లోగా ప్రక్రియ పూర్తి



3


విలేకరులు కావలెను

ప్రజాస్వరం

పదిహేడు సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజాస్వరం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.



సెల్ : 800 860 9999


గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రం ఆయనను మహారాష్ట్రకు బదిలీ చేసింది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మను రాష్ట్రానికి కొత్త గవర్నర్‌గా నియమించింది.

2





# పవర్ ప్లాంట్లలో భారీ కుంభకోణం

- యాదాద్రి పవర్ ప్లాంట్ ఒప్పందం రూ.25 వేల కోట్లే
- ఇప్పుడు వ్యయం రూ.40 వేల కోట్లకు పెరిగే అవకాశం
- అంచనాలు 45శాతం పెంచి విద్యుత్ సంస్థల్ని నష్టాల్లోకి నెట్టారు
- భద్రాద్రి ప్లాంట్ లోనూ పెద్ద ఎత్తున గోల్ మాల్
- ప్రాజెక్టు కట్టాల్సిన చోట కట్టలేదు
- ఇండియా బుల్స్ నుంచి రూ.వెయ్యి కోట్లు మెక్కారు
- అవినీతిని తేల్చేందుకే విద్యుత్ శాఖపై కమిషన్ వేశాం
- కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడైతే రద్దు చేయాలని కోర్టుకెందుకు వెళ్లారు?
- అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం

3

# శ్రీశైలం గేట్లు ఓపెన్

- మూడు గేట్లు తెరిచి నీటి విడుదల
- పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రస్తుతం 878.40
- జూరాల, సుంకేసుల నుంచి పోటెత్తుతున్న వరద
- సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు



**కర్నూలు, జూలై 29 (ప్రజాస్వరం):** శ్రీశైలం రిజర్వాయర్ మూడు గేట్లను అధికారులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. క్రిష్ణా నదిపై ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు, సుంకేసుల డ్యాం నుంచి పెద్ద ఎత్తున వరద పోటెత్తుతుండడంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. దీంతో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు గేట్లను తెరిచారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులు ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 179.89 టీఎంసీల నిల్వ ఉంది. రిజర్వాయర్ కు 4,69,536 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తున్నది. జూరాల నుంచి 3,29,058 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,40,478 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో 78,056 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు, ఏపీకి చెందిన కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 23,141 మిగతా 2 లో..

## సోమేశ్ కుమార్ పై కేసు

జీఎస్టీ కుంభకోణంలో మాజీ సీఎస్‌ను ఏ5గా చేర్చిన పోలీసులు

పన్ను ఎగవేతదార్లకు సహకరించారని ఆరోపణలు

వాణిజ్య పన్నుల శాఖ జేసీ రవి ఫిర్యాదు

రూ. వేల కోట్ల అక్రమాలు జరిగినట్టు గుర్తింపు

2






## నికోలస్ మదురో హ్యాట్రిక్

మూడోసారి వెనిజులా అధ్యక్షుడిగా విజయం

మళ్లీ ఎర్రజెండాకే పట్టం కట్టిన ప్రజలు

2



## బ్రిడ్జిలెందుకు కూలుతున్నాయ్..

పాత, కొత్తవాటిపై స్ట్రక్చరల్ ఆడిట్ చేపట్టండి

బలహీనంగా ఉంటే కూల్చేయండి.. లేదా పునర్నిర్మించండి

బీహార్ సర్కారుకు సుప్రీం నోటీసులు

2



చల్లబసాయపల్లె లోని తెలుగుగంగ జలాశయం-1లో ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. పోలీసులు గాలింపు చేపట్టారు.

2

## తెలుగుగంగలో గల్లంతు

# జైపాల్ కృషితోనే విద్యుత్ వాటా పెరిగింది

- రాష్ట్రాన్ని చీకట్ల నుంచి కాపాడిన గొప్ప వ్యక్తి
- విద్యుత్ వ్యవహారంలో బీఆర్ఎస్ భుజాలు తడుముకుంటోంది
- అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి
- ఐదో రోజు వాడీవేడిగా చర్చలు

**హైదరాబాద్ జూలై 29 (ప్రజాస్వరం):** విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. విభజన చట్టంలో లేని స్పీకింగ్ ఆర్డర్ ను విద్యుత్ విషయంలో 54 శాతం తెలంగాణకు వచ్చేలా జైపాల్ రెడ్డి కృషి చేశారని కొనియాడారు. శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రకారం 36 శాతం తెలంగాణలో, 64 శాతం ఆంధ్రప్రదేశ్ లో ఉందన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు 36 శాతం, ఏపీకి 64 శాతం విద్యుత్ వచ్చేలా ఉందన్నారు. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ దయ, జైపాల్ రెడ్డి కృషి వల్ల విద్యుత్ సమస్య నుంచి తెలంగాణ గట్టెక్కిందని గుర్తు చేశారు. ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్ పై న్యాయవిచారణ జరుగుతోందని, విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే బీఆర్ఎస్ సభ్యుల నిజాయితీ బయటకు వచ్చేదని, న్యాయ విచారణ కోరింది వాళ్లే, ఇప్పుడు వద్దంటున్నది వాళ్లేనని దుయ్యబట్టారు. విద్యుత్ పై విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని, విచారణ కమిషన్ కొత్త చైర్మన్ ను సోమవారం సాయంత్రం కల్లా నియమిస్తామని స్పష్టం చేశారు. విచారణలో వీళ్ల అవినీతి బయటకు వస్తుందని అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపం అని జగదీశ్వర్ రెడ్డి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి చురకలంటించారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ అన్నీ వాళ్ల బినామీలకే ఇచ్చారని, ప్రైవేటు కాంట్రాక్టులు బీఆర్ఎస్ వాళ్లకు ఇవ్వడంతో పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని సీఎం ఆరోపణలు చేశారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే నిర్ణయం తీసుకున్నారని, విద్యుత్ కోతలు ఉండకూడదని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే హైదరాబాద్ కు ఆదాయం పెరిగిందని కితాబిచ్చారు.



**సభకు రానప్పుడు ప్రతిపక్ష హోదా ఎందుకు?**

బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నామని, కెసిఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే కెసిఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదనడం సరికాదన్నారు. సభకు రానప్పుడు కెసిఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత హోదా కెసిఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చుకదా? అని రాజగోపాల్ రెడ్డి చురకలంటించారు.తెలంగాణ విభజన సమయంలో అధిక విద్యుత్‌ను మన రాష్ట్రానికి యుపిఎ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరాల మేరకు విద్యుత్‌ను కేటాయించాలన్నారు. విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నామని,

**పవర్ పై చర్చ..**

బీఆర్ఎస్ నేతలపై అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఛత్తీస్ గఢ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై విచారణ చేయాలని బీఆర్ఎస్ నేతలే అడిగారని, అందుకే విచారణ కమిషన్‌ను నియమిం చామని తెలిపారు.కమిషన్ దగ్గరకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్ పైనే ఆరోపణలు చేశారని చెప్పారు.విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారని తెలిపారు.విచారణ కొనసాగించా ల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, కానీ కొత్త కమిషన్ చైర్మన్ ను నియ మించాలని ఆదేశించిందని అన్నారు. కొత్త చైర్మన్ ను సోమవారం నియమిస్తామని చెప్పారు.తెలంగాణకు బీఆర్ఎస్ నేతలే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతు న్నారని తెలిపారు. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ దక్కిందని చెప్పారు.ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు, సంబంధిత ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉంద ని తెలిపారు.కానీ, ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారని చెప్పారు.రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణ కు ఇప్పించారని తెలిపారు. 53.46శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని అన్నారు.సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు విద్యుత్ ఒప్పందాల విష యంలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, ఇంకెన్నాళ్లు ఈ ఊదరగొట్టు మాటలు అని నిలదీశారు.

**వారి ఆస్తులు పణంగా పెట్టి ప్రాజెక్టులు కట్టలేదు..**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్.. ఆస్తులు పణంగా పెట్టి ప్రాజెక్టులు కట్టలేదని, మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మించినప్పటి నుంచే లీకేజీలు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టు పునాదుల నుంచే సరిగా పనులు జరగలేదన్నారు. తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టి కట్టారని మండిపడ్డారు. ప్రాజెక్ట్ ను రిపేర్ చేయడానికే తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరంపై మంత్రి కేటీఆర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అన్నారు.

**తెలంగాణ అథ్లెట్స్ కు సీఎం రేవంత్ అభినందనలు**

పారిస్ ఒలింపిక్స్ 2024లో ఆయా కేటగిరీల తొలి దశల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోన్న తెలంగాణ అథ్లెట్స్ నిఖత్ జరీన్(బాక్సింగ్), శ్రీజ ఆకుల (టేబుల్ టెన్నిస్), పీవీ సింధు (బ్యాడ్మింటన్) లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అలాగే తన ఈవెంట్ కోసం సిద్ధమవుతోన్న ఇషా సింగ్ (షూటింగ్)కు కూడా సీఎం గారు బెస్ట్ విషెస్ చెప్పారు. వీరంతా తర్వాతి దశల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించి విజయంతో దేశానికి మెడల్స్ సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# శ్రీనన్న 'నిరుద్యోగ కానుక'

**పాలేరు నియోజకవర్గ నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్**

**వాల్ పోస్టర్ విడుదల చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



ఖమ్మం, జూలై 29 (ప్రజాస్వరం) : పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి 'నిరుద్యోగ కానుక' పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు.

# వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్

**సీఎం రేవంత్ రెడ్డికి రూట్ మ్యాప్ వివరించిన రైల్వే అధికారులు**

**145 కి.మీటర్ల మేర నిర్మాణం**

**రూ.3500 కోట్ల వ్యయం**



**హైదరాబాద్, జూలై 29, (ప్రజాస్వరం):** దక్షిణ తెలంగాణలో మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటులో కీలకమైన 'వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' రూట్ మ్యాప్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే శాఖ అధికారులకు సూచనలు చేశారు. చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్, ఇతర అధికారులు సోమవారం సాయంత్రం అసెంబ్లీ విరామంలో సీఎంని ఆయన కార్యాలయంలో కలిసి, వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్ ప్రెజెంట్ చేశారు.


వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా మొత్తం 145 కిలోమీటర్ల మేర సుమారు రూ.3500 కోట్లతో ఈ రైల్వే లైన్ నిర్మించనున్నారు. 'వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' ప్రణాళికల్ని వడివడిగా పూర్తిచేసి, పనులు చేపట్టే దిశగా రైల్వే శాఖకు సహకరించాలని ఆర్ అండ్ బీ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో పరిగి, మక్తల్, నారాయణపేట ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, శ్రీహరి వెంకట్, పర్నికా రెడ్డి, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన పాల్గొన్నారు.

# నికోలస్ మదురో హ్యాట్రిక్



**వెనిజులా:** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో 51.2% ఓట్లతో మూడవసారి గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. 25 ఏళ్ల సోషలిస్టు పాలనను కూలదోసేందుకు పశ్చిమ దేశాలు పన్నిన అనేక కుట్రలు, కుతంత్రాలను ఇక్కడ ప్రజలు పారనివ్వలేదు. అధ్యక్షుడు మదురోకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాల బహుళజాతి, కార్పొరేట్ ప్రచార బాకాలు అసత్య ప్రచారాన్ని అదే పనిగా సాగించినా దేశ ప్రజలు మదురోకు మరోసారి పట్టం కట్టారు. ఈ ఎన్నికల్లో పది మంది దాకా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నప్పటికీ ప్రధాన పోటీ అధ్యక్షుడు మదురో, యూనిటరీ డెమొక్రటిక్ ప్లాట్ ఫామ్ కు చెందిన ఎడ్మండో గొంజాలెజ్ మధ్యే సాగింది. బూజుపట్టిన నిరంకుశ కులీన వర్గాల ప్రతినిధి గొంజాలెజ్. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగితే గొంజాలెజే గెలుస్తాడని విస్తృతంగా ప్రచారం చేశారు. కానీ ఎన్నికలు ఎంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్నాయో తెలుసుకునేందుకు వెనిజులా ఎన్నికల సంఘం అంతర్జాతీయ పరిశీలకులను ఆహ్వానించి గట్టిదెబ్బకొట్టింది.

# శ్రీశైలం గేట్లు ఓపెన్



(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కులను, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇంకా శ్రీశైలం వెనుక జలాల నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 18 వేల క్యూసెక్కులను, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

# గవర్నర్ ను కలిసిన రేవంత్

**హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం):** రాజ్ భవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం రాజ్ భవన్ కు వెళ్లిన ఆయన ముందుగా గవర్నర్ ను శాలువాతో సన్మానించి కాసేపు ముచ్చటించారు. ఝార్ఖండ్ గవర్నర్ గా పని చేస్తున్న సీపీ రాధాకృష్ణన్ ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనను తాజాగా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు బదిలీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా 10 రాష్ట్రాలకు గవర్నర్లను నియమించింది. అందులో భాగంగా రాధాకృష్ణన్ ను స్థానంలో జిష్ణుదేవ్ వర్మను తెలంగాణ గవర్నర్ గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. 1957 ఆగస్టు 15న జన్మించిన ఆయన 2018-2023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

# సినారె తెలుగు జాతికి గర్వకారణం

**సాహితీ లోకానికి ఆయన చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రవీంద్రభారతిలో 93వ జయంతి**




**హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం):** స్వర్గీయ డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారె) తెలంగాణ వారైనప్పటికీ యావత్ తెలుగు జాతికి గర్వకారణంగా నిలుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు సాహితీ లోకానికి సినారె చేసిన సేవలు కలకాలం గుర్తుండి పోయేలా ఒక విద్యా సంస్థకు వారి పేరు పెడతామని, కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డి గారి 93వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుశీల నారాయణరెడ్డి ట్రస్టు సినారె గారి పేరు మీద నెలకొల్పిన "విశ్వంభర డాక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారాన్ని" ప్రముఖ తమిళ రచయిత్రి శివశంకరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సినారె గారు రచించిన "సమన్వితం" పుస్తకాన్ని కూడా సీఎం గారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ వరప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీ మురళీ మోహన్, సినారె కుటుంబీకులు, పలువురు సాహితీవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి : వైఎస్ షర్మిలా

**విజయవాడ, జూలై 29, (ప్రజాస్వరం)** : ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో పంటలు, పల్లెలు నీటమునిగాయని, రైతుల ఆర్తనాధాలు చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ఇప్పటికీ మీ నీతి ఆయోగ్ మీటింగ్ ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రిగారు, రైతులు, ప్రజలూ అలల్లో కొట్టుకుపోతున్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు మళ్లీ తాజాగా కోనసీమ వరదనీటిలో చిక్కుకుంది. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏది. బీహార్ రాష్ట్రానికి వరద సహాయం కింద వేల కోట్ల రూపాయలు బీజేపీ సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు. ఏపీ పట్ల ఎందుకు కేంద్రానికి ఇంత నిర్లక్ష్య ధోరణి ? ఏపీకి చెందిన 25 ఎంపీలు బీజేపీకి మద్దతు ఇస్తున్నారు.. మరి ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? అని ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా లేదా? నష్టపరిహారం మీద ఇంకా స్పష్టత లేదు? ఇవన్నీ వదిలేసి, పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజల్ని తీవ్రంగా కలచివేస్తోందని అన్నారు.

రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15000 రూపాయలు ఖర్చుపెట్టాడు. అంతేకాకుండా ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం కలిపి సుమారు రూ.800 కోట్లు (అంచనా). ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవా ల్సింది సర్కారే కాదా? మెడ లోతు నీళ్లలో మునిగి మేము కాంగ్రెస్ నాయకులం రైతన్న కష్టాన్ని మీకు వివరించాం. మా నిబద్ధతలో మీకు పావు వంతు ఉన్నా మీ సర్కారు ఈ నిర్లక్ష్యం చూపదు. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి, రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

## జిల్లా దవాఖాను పరిశుభ్రంగా ఉంచాలి

**వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలి**

**ఖమ్మంలో ఆస్పత్రిని తనిఖీ చేసిన మంత్రి నాగేశ్వర్ రావు**

**ఖమ్మం, జూలై 29 (ప్రజాస్వరం):** ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో .600 పడకలు మంజూరవగా, ప్రస్తుతం 450 పడకలు మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు 600 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉందని, ఆసుపత్రిని ప్రతి రోజూ శుభ్రం చేయాలన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. రోగులతో మర్యాదగా మెలగాలని సూచించారు. ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బందిని నియమించేందుకు ఇప్పటికే ఔట్ సోర్సింగ్ కోసం కలెక్టర్ ప్రకటన విడుదల చేశారని తెలిపారు. డాక్టర్లు , సిబ్బంది, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మాత శిశు కేంద్రం ఎదురుగా డ్రైనేజీ సరిగా లేకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే పనులు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వారంలో ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్లకు ఆదేశించారు. మంత్రి ఆకస్మిక తనిఖీలల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ , పాల్గొన్నారు.

# సోమేశ్ కుమార్ పై కేసు

**హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం):** జీఎస్టీ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో రూ.1,000 కోట్ల కుంభకోణం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో అయిదో నిందితుడిగా సోమేశ్ కుమార్ ను చేర్చారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ. వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది.

# తెలుగుగంగలో ముగ్గురు గల్లంతు

**కడప, జూలై 29 (ప్రజాస్వరం):** చల్లబసాయపల్లెలోని తెలుగుగంగ జలాశయం-1లో ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఆదివారం ఇంట్లో చెప్పి తెలుగుగంగ జలాశయం వద్దకు యువకులు వెళ్లారు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు జలాశయం వద్దకు చేరుకుని గాలింపులు మొదలుపెట్టారు. అక్కడ యువకులకు సంబంధించిన దుస్తులు, చెప్పులు ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# బ్రిడ్జీలెందుకు కూలుతున్నాయ్..

- పాత, కొత్తవాటిపై స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించండి
- బలహీనంగా ఉంటే కూల్చేయండి..లేదా పునర్నిర్మించండి
- బీహార్ సర్కారుకు సుప్రీం కోర్టు నోటీసులు
- భద్రతపై అత్యున్నత న్యాయస్థానంలో పలువురి పిటిషన్లు

**బీహార్ జూలై 29 :** బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవలే రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. బ్రిడ్జిలు కూలిన ఘటనలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది.కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్ గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.



# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

సోమవారం, 29 జూలై 2024 www.prajaaswaramdaily.com 2PM





రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్

# రేపే రెండో విడత..

**రూ. లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి నిధులు**

**అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : రెండో విడత రైతు రుణమాఫీపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామన్న హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పుడు రెండో విడత రైతు రుణమాఫీకు సిద్ధమైంది. ఈ నెలాఖరులో రెండో విడత, వచ్చే నెల మొదటి వారంలో మూడో విడత నిధులు విడుదల చేస్తామన్న ప్రకారమే రేపు నిధులు విడుదల చేస్తుంది సర్కార్. రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేసే విషయమై ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. రేపు రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి రేపు నిధులు పడుతాయని వెల్లడించింది. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు.

రేపు సభలో రుణమాఫీ పై తెలంగాణ సర్కార్ చర్చ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు విశ్వనీయ సమాచారం. రేపు కూడా సభలో 19 శాఖల పద్దులపై చర్చ నేపథ్యంలో ప్రకటన ఐనా చేయాలని సర్కార్ భావిస్తుంది. కాగా, మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొంత మంది రైతుల ఖాతాల్లో నగదు పూర్తిగా జమ కావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపై మంత్రి తుమ్మల వివరణ ఇచ్చారు. రుణమాఫీ సొమ్మును రిజర్వ్ బ్యాంకు ఈ-కుబేర్ విధానంలో జమ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 17,877 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ. 84.94 కోట్ల రూపాయలు జమ కాలేదన్నారు. ఆ నిధులు ఆర్‌బీఐ వద్దే ఉన్నాయని తెలిపారు.

# పవర్‌ప్లాంట్ల పేరిట భారీ దోపిడీ



**యాదాద్రి పవర్ ప్లాంట్ ఒప్పందం రూ.25 వేల కోట్లకే..**

**ఇప్పుడు రూ.40 వేల కోట్లకు వ్యయం పెరిగే అవకాశం**

**45 శాతం అంచనాలు పెంచి విద్యుత్ సంస్థల్ని నష్టాల్లో ముంచారు**

**సత్యహరిచంద్రులే అయితే గుండెలెందుకు బాదుకుంటున్నారు?**

**శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : పవర్ ప్లాంట్ల పేరిట రాష్ట్రంలో భారీ దోపిడీ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో విద్యుత్ శాఖపై జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ఒప్పందం రూ.25 వేల కోట్లకే జరిగిందని.. కానీ ఇప్పుడు అది రూ.40 వేల కోట్లకు వ్యయం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఎన్టీపీసీ నుంచి పవర్ తీసుకునే అవకామున్నా మెగావాట్ కు రెండున్నర కోట్ల అంచనాలు పెంచారని తెలిపారు. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లలో అవినీతిని తేల్చేందుకే విద్యుత్ శాఖపై కమిషన్ వేశామని చెప్పారు. కమిషన్ ను రద్దు చేయాలని కోర్టుకు వెళ్లారని, కోర్టులో మొట్టికాయలు పడగానే.. గొంతులో వెలక్కాయపడ్డట్లయిందని తెలిపారు. 45 శాతం అంచనాలు పెంచి విద్యుత్ సంస్థల్ని నష్టాల్లో ముంచారని అన్నారు. లోకల్ సెంటిమెంట్ ను రగిల్చేందుకే జగదీశ్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగదీశ్ రెడ్డి మీద నల్లగొండ ప్రజలకు ఎంత విశ్వసనీయత ఉందో మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలిసిపోయిందని ఎద్దేవా చేశారు.

### విభజన చట్టంలోనే విద్యుత్ పంపకాలు

తెలంగాణకు విద్యుత్ వెలుగులు తీసుకువచ్చింది తామే అనట్లుగా బీఆర్ఎస్ మాట్లాడుతున్నదని.. కానీ, విభజన చట్టంలో వినియోగం ప్రాతిపదికన విద్యుత్ పంపకాలు చేసిందే యూపీయే ప్రభుత్వమేనని సీఎం అన్నారు. విభజన చట్టం ప్రకారం విద్యుత్ పంపకాలలో తెలంగాణకు 36 శాతం, ఏపీకి 64 శాతం వచ్చేలా ఉంటే జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేసి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీని ఒప్పించి తెలంగాణకు 53.46 శాతం ఇప్పించి కేంద్రం నుంచి ఆదేశాలు ఇప్పించి ఆనాడు తెలంగాణను చీకట్ల నుంచి కాపాడారన్నారు. ఇక్కడ కూర్చున్నవారు, పొంకనాలు కొడుతున్నవారు ఏం చేయలేదన్నారు. తెలంగాణకు అదనంగా ఇచ్చిన విద్యుత్ మీద కేసు వేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తే తాను ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి చంద్రబాబును ఆపామని చెప్పారు. గురువులకు పంగనామాలు పెట్టే లక్షణం మీదే అని దుయ్యబట్టారు. గతంలో ఇదే సభలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండగా.. తాను ప్రతిపక్షంలో ఉన్నానని చెప్పారు. ఆనాడు సమాధానం చెప్పలేక తెలంగాణకు చీకటి రోజులు అని పేర్లు కింద కొట్టి మార్షల్స్ ను పెట్టి నన్ను బయటకు ఈడ్చి బయటపడేశారని అన్నారు. నాడు నేను టీడీపీలో ఎమ్మెల్యేగా ఉన్నా నిజాయితీగా మాట్లాడానన్నారు.

### వాటి ఫలితంగానే కరెంటు

ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన విద్యుత్ ప్రాజెక్టులు తెలంగాణ వచ్చాక ఉత్పత్తిలోకి రావడంతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నుంచి బయటపడిందన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం జరిగితే విద్యుత్ కోతలు ఉండకూడదని రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కానీ సిగ్గులేకుండా ఇంకా విద్యుత్ ను మేమే ఉత్పత్తి చేశామని బీఆర్ఎస్ సభను తప్పుదోవ పట్టిస్తున్నది మండిపడ్డారు.

## అవినీతి జరగకపోతే కోర్టుకెందుకు వెళ్లారు?

విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాల విషయంలో తమ నాయకుడు కేసీఆర్ సత్య హరిశ్చంద్రుడు అన్నట్లుగా మాట్లాడిన బీఆర్ఎస్ సభ్యులు ఇవాళ జ్యుడీషియల్ కమిషన్ విచారణ రద్దు చేయాలని కోర్టుకు వెళ్లారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా మాట్లాడిన సీఎం.. బీఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యుత్ అంశంలో ఎంక్వైరీ వేస్తామని వేము అనలేదు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కోరడంతో ఛత్తీస్ గఢ్, యాదాద్రి పవర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై ఎంక్వైరీ కమిషన్ నియమించాం. కమిషన్ సమన్లు జారీ చేస్తే బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరై కేసీఆర్త న నిజాయితీ నిరూపించుకోవాల్సింది పోయి కమిషన్ పై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ అంశంలో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సెగ తగలగానే కమిషన్ విచారణ వద్దంటూ కోర్టుకు వెళ్లారన్నారు. అయితే హైకోర్టులో వీరి వాదనను కొట్టివేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లారని అక్కడ అభ్యంతరం ఉంటే కమిషన్ ఛైర్మన్ ను మార్చాలని సూచిస్తూనే విచారణ మాత్రం జరగాల్సిందే అని తేల్చి చెప్పిందన్నారు. ఇవాళ సాయంత్రం లోపు విద్యుత్ కమిషన్ కు కొత్త ఛైర్మన్ను నియమిస్తామని సీఎం వెల్లడించారు. విద్యుత్ విషయంలో విచారణ చేస్తే బీఆర్ఎస్ నేతలు గుండెలు ఎందుకు బాధుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకే ఇస్తే కోర్టుకు ఎందుకు వెళ్లారు? ఇందులో ఫ్రాడ్ జరిగిందని ఆరోపించారు.

## మతలబులన్నీ తెలుసు

బీహెచ్ఈఎల్ పనులు ఇవ్వడంలో మీరు ఎక్కడ గండి కొట్టారు? ఎక్కడ బొక్కారు? ఎక్కడ మెక్కిరో మాకు తెలియదా? మేమేం చదువుకోకుండానే ఇక్కడికి వచ్చామా? అని సీఎం వ్యక్తం చేశారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో గుజరాత్ లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారు. ఇండియా బుల్స్ నుంచి వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదన్నారు. వీళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది. వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు.

# సాయంత్రంలోగా కొత్త ఛైర్మన్ : సీఎం



హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే బీఆర్ఎస్ నేతలు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం విద్యుత్ చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు. విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు జరుగకపోతే విచారణ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ నేతలు ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. సాయంత్రంలోగా విద్యుత్ కమిషన్ కు కొత్త ఛైర్మన్ ను నియమిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. 24 గంటల విద్యుత్ చంద్రబాబు హయాంలోనే నిర్ణయం జరిగిందని గుర్తుచేశారు. యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలతో హైదరాబాద్ ఆదాయం పెరిగిందని తెలిపారు. విద్యుత్ సంక్షోభం నుంచి బయటపడేలా చేసింది కాంగ్రెస్సే అని అన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్ పై న్యాయ విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడు అనేలా జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. అంత నిజాయితీపరులైతే కమిషన్ ఎదుట ఎందుకు వివరాలు సమర్పించలేదని ప్రశ్నంచారు.

# వెంకట్‌రెడ్డి వర్సెస్ జగదీష్‌రెడ్డి



హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : విద్యుత్ రంగంపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ఇద్దరు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండలో జగదీశ్ రెడ్డికి క్రిమినల్ రికార్డు ఉందని ఆరోపించారు. మర్డర్ కేసులో జగదీశ్ రెడ్డి 16 ఏళ్లు కోర్టు చుట్టూ తిరిగారని అన్నారు. దీనికి జగదీశ్ రెడ్డి స్పందిస్తూ.. మూడు కేసుల్లో కోర్టు తనను నిర్దోషిగా తేల్చిందని తెలిపారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలను తక్షణమే రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను జగదీశ్ రెడ్డి కోరారు. మటిరెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని జగదీశ్ రెడ్డి ప్రకటించారు. దీనికి కోమటిరెడ్డి స్పందిస్తూ.. జగదీశ్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. నిరూపించలేకపోతే తాను కూడా మంత్రి పదవికి రాజీనామా చేస్తా అని సంచలన ప్రకటన చేశారు. అసలు జగదీశ్ రెడ్డి గురించి మాట్లాడితే తమ గౌరవం పోతుందని అన్నారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిపైనా జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ నేత కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడే అని.. మీలాగా సంచులు మోసిన చంద్రుడు కాదని ఎద్దేవా చేశారు.

## అప్పులు చేసింది వాస్తవమే ..

హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : అసెంబ్లీలో విద్యుత్ శాఖపై చర్చ ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విచ్చలవిడిగా అప్పులు చేసి విద్యుత్ సంస్థను బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. పవర్ ప్లాంట్ల నిర్మాణం పేరుతో ప్రజాధనం వృథా చేశారని మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందించారు. 2014 జూన్ లో అధికారంలోకి వచ్చి నవంబర్ నాటికి 24 గంటల కరెంట్ ఇచ్చామని అన్నారు. ఆరోజు రాష్ట్రంలో విద్యుత్ ఉన్నా.. సరఫరాకు లైన్లు, సౌకర్యాలు లేవని అధికారులు చెప్పినట్లు తెలిపారు. దాదాపు రూ.90 వేల కోట్లు పెట్టి విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసినట్లు చెప్పారు. వినియోగం ఆధారంగానే విభజన సమయంలో రాష్ట్రానికి విద్యుత్ ను కేటాయించారని అన్నారు. అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. అప్పులు చేస్తున్నామని ఆనాడే స్వయంగా కేసీఆర్ అసెంబ్లీ వేదికగా చెప్పారని గుర్తుచేశారు. తరచూ తాము అప్పులు చేశామని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేయొద్దని హితవు పలికారు.

## అసెంబ్లీకే రాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?

### కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శాసనసభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీలో చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం సమావేశాలు ప్రారంభం కాగానే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు చేయడం కరెక్ట్ కాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.

### యాదాద్రి ప్లాంట్ వద్దని చెప్పాం

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ రంగం నిర్వీర్యం అయిందని రాజగోపాల్ రెడ్డి తెలిపారు.' రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?' అని రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు.

## డిజిటల్ ఆస్తులను కాపాడండి: కేటీఆర్



ప్రజాస్వరం : ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన ముఖ్యమైన సమాచారం, వివరాలను తొలగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దీనిపై వెంటనే జోక్యం చేసుకోవాలని సీఎస్ శాంతికుమారిని కోరారు. గత ప్రభుత్వ సమాచారం, వివరాలు రాష్ట్ర ప్రజల ఆస్తి అని ఆయన తెలిపారు. భావితరాల కోసం ఈ డిజిటల్ సంపదను రక్షించాలని కోరారు. తగిన చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ముందుకెళ్తామని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## సరిహద్దు వద్ద ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

### ఎస్పీ నారాయణరెడ్డి


**తాండూరు, జూలై 29(ప్రజాస్వరం) :**

బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సీఐ అశోక్ తో కలిసి తనిఖీ చేశారు, అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలు కేసులకు సంబంధించిన వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు పక్కనే ఉండడం వల్ల కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. డయల్ నెంబర్ 100కు చేసిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలన్నారు. సరిహద్దుల నుంచి జిల్లా పరిధిలోకి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేటట్లు సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో బషీరాబాద్ ఎస్ఐ రమేష్‌కుమార్, ఏఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు చట్టపరంగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్, జులై 29 (ప్రజా స్వరం) :**

ప్రజావాణి సమస్యలను చట్టపరంగా సమస్యల పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితి ని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగిందనీ అన్నారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకునేల చూడాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా సత్సంబంధాలు కలిసి ఉండాలని అన్నారు. శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

**వికారాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ మహరాజ్ నివాసంలో ఇటీవలే బషీరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన షేక్ మునీర్, సత్యానందంలకు వెంకటేష్ మహరాజ్, రాకేష్ మహరాజ్, రోహిత్ మహరాజ్‌లు సన్మానించారు. వారితోపాటు బషీరాబాద్ గ్రామ పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోహిత్ మహరాజ్, మస్తాన్, సాయిలు గౌడ్, మాజీ ఎంపీటీసీ నరేష్, రాములు పంతులు తదితరులు పాల్గొన్నారు.





# జోరందుకున్న ఖరీఫ్ సాగు

## వికారాబాద్ జిల్లాలో 3.74 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తి, కంది పంటలు

### కంది పంటలో ఎర్ర కంది, తెల్ల కంది..



**రెండు రకాలు రైతులు సాగు చేస్తారు. ఈ రెండు రకాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది. నల్ల రేగడి నేలల్లో ఎకరానికి 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు కందులు పండితే చల్క నేలల్లో మూడు నుంచి ఐదు క్వింటాళ్ల వరకు కంది పంట దిగుబడి అవుతుంది. పెట్టుబడులు పోను రైతులకు ఎకరానికి కనీసం రూ. 20 నుంచి 25 వేల ఆదాయం వస్తుంది. అలాగే పత్తి పంట ఎకరాకు పది నుంచి పన్నెండు క్వింటాళ్ల వరకు దిగుబడి అవుతుంది. పంట సాగు ద్వారా ఎకరానికి రైతుకు పంట పెట్టుబడులూ పోను రూ .30 నుంచి 35 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. అయితే అధిక వర్షా ల వలన అతివృష్టి పరిషత్తులు ఏర్పడితే పంట దిగిబడుల్లో మార్పులు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో సగం పంట దిగుబడును కూడా వచ్చే పరిస్థితి ఉన్నదని రైతులు చెబుతున్నారు. కంది పత్తి రెండు పంటలకు శనగపప్పు ఇతర తెగుళ్ల వల్ల కూడా నష్టం జరుగుతుంది. దీంతో రైతులు వాటి నిర్మూలనకు కొన్ని సందర్భాల్లో మోతాదుకు మించి రసాయనికి మందులు పిచికారి చేసి పంట పెట్టుబడులకు అధిక ఖర్చులు చేస్తున్నారు.**

**వికారాబాద్, జూలై 29 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లాలో వర్షాధారంగా ఖరీఫ్ సీజన్లో అత్యధిక విస్తీర్ణం సాగుతున్న ప్రధాన పంటల్లో కంది, పత్తి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. అపరాల పంటగా కంది పంటను (పప్పు ధాన్యం పంట), వాణిజ్య పంటగా పత్తి పంటను రైతులు వికారాబాద్ జిల్లాలో అధిక విస్తీర్ణం సాగు చేస్తున్నారు. కేవలం వర్షాధారంగానే ఈ రెండు ప్రధాన పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఇంకా 170 నుంచి 180 రోజుల పంట కాలం ఉండే ఈ రెండు పంటలు జూన్, జూలై నెలలో విత్తుకుని నవంబర్, డిసెంబర్ నెలాఖరు వరకు రైతులు పంట కోతలు కోస్తారు. గత కొన్నాళ్లుగా రైతులు వాణిజ్య పంటపై మక్కువ చూపి కందికి బదులుగా పత్తి పంటను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేవారు. అయితే గత సీజన్‌లో కంది పంటకు మంచి ధరలు లభించడంతో రైతులు కంది పంట సాగుకు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్లో గత సీజన్‌లో రైతుకు క్వింటాలు కందులకు రూ.10,500 నుంచి 11 వేల వరకు ధరలు లభించాయి. దీంతో పత్తి పంటపై ఆసక్తి చూపిన రైతులు ఈసారి కంది పంటను కూడా సాగు చేసేందుకు మక్కువ చూపారు. దీంతో వికారాబాద్ జిల్లా పరిధిలో తాండూరు, కొడంగల్ ప్రాంతాల్లో అధిక విషయంలో రైతులు కంది పంటను సాగు చేస్తున్నారు. జిల్లా పరిధిలో దాదాపు లక్ష 75 వేల ఎకరాల విస్తీర్ణంలో కంది పంటను రైతులు సాగు చేస్తున్నారు . పత్తి పంటను కూడా దాదాపు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. అయితే పత్తి పంటకు గత సీజన్లో క్వింటాలకు రూ .ఏడు నుంచి 8 వేల లోపు ధర మాత్రమే లభించడంతో ఈసారి కంది పంట సాగుపై రైతులు ఆసక్తి కనబరిచారని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు .

## ఉపాధ్యాయురాలి సస్పెన్షన్ ఎత్తివేయాలి

### తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

**మెదక్, జులై 29 (ప్రజా స్వరం) :**

ఖమ్మం జిల్లా పేరువంచ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు శీరిష సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రం గుల్షన్ క్లబ్ లో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టారీతిగా జుట్టు పెంచుకొని, విచిత్ర వేషధారణతో ఉన్న విద్యార్థుల జుట్టు కత్తిరించిన ఖమ్మం జిల్లా పేరువంచ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు శీరిష సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురాలి పై సస్పెన్షన్ వేటు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎంత చెప్పినా వినని విద్యార్థులను మార్చే ప్రయత్నం చేశారని దానికి సస్పెన్షన్ చేయడం భావ్యం కాదన్నారు. మారుతున్న కాలనుగుణంగా విద్యార్థులలో విచిత్రమైన మార్పులు వస్తున్నాయని వాటిని తల్లిదండ్రులు సరిచేయాలని కోరారు. తల్లిదండ్రుల మాట వినని విద్యార్థులను మార్చే బాధ్యత ఉపాధ్యాయులపైననే ఉందని, లేదంటే విద్యార్థులు పూర్తిగా చెడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎంత చెప్పినా వినని విద్యార్థులలో మార్పు కోసమే ,తప్పని పరిస్థితులలో జుట్టు కత్తిరించారని అన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు మాధవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వినోద్, నరేందర్, నర్సింలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు మాజీ మంత్రి నివాళి

**వికారాబాద్, జూలై 29 (ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కల్ ఖోఢ గ్రామ మాజీ సర్పంచ్ బసయ్య గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సోమవారం వారి గ్రామానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీమంత్ కుమార్, నరేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, సాయికిరణ్, నరేష్ తదితరులు ఉన్నారు.





**నివాళులర్పించిన ఎమ్మెల్యే యాదయ్య..**

మోమిన్‌పేట్ మండలం ఎన్కెపల్లి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగులయ్య మరణించాడు. వారి మృతదేహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సోమవారం నివాళులర్పించారు.

## జిల్లా పరిధిలో కొత్త రైల్వే లైన్లు



**వికారాబాద్, జూలై 29 (ప్రజాస్వరం):**

వికారాబాద్ జిల్లా పరిధిలో రెండు కొత్త రైల్వే మార్గాల ఏర్పాటుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. కొన్ని దశాబ్దాలుగా ప్రతిపాదన ఉన్న వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపడంతో రూ.3500 కోట్ల అంచనాతో 145 కిలోమీటర్ల పొడవులో రూపొందించిన వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్‌కు రూట్ మ్యాప్‌ను ముఖ్యమంత్రికి దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యన్ పలు సూచనలు చేశారు. రైల్వే అధికారులతో జరిపిన సమావేశంలో వికారాబాద్ జిల్లాకు చెందిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డిలు పాల్గొన్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణ పూర్తయితే వికారాబాద్ జిల్లాతో పాటు మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పరిధిలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. వికారాబాద్ జిల్లా పరిధిలో పరిగి, కొడంగల్, మక్తల్, కోస్గి, నారాయణపేట్ ప్రాంతాల మీదుగా రైల్వే స్టేషన్లు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. కాగా, తాండూరు నుంచి జహీరాబాద్ వరకు కొత్తగా నిర్మించే రైల్వే లైన్ ఏర్పాటుకు సర్వే పనులు పూర్తయినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. రూ. 1350 కోట్ల వ్యయంతో 75 కిలోమీటర్ల పొడవు నిర్మించే ఈ రైల్వే లైన్ ద్వారా వికారాబాద్ సంగారెడ్డి మెదక్ , సిద్దిపేట జిల్లాల ప్రజలకు రవణా సౌకర్యాలు మెరుగవుతాయి. తాండూరు నుంచి జహీరాబాద్ మార్గంలో కరణ్కోట్, బెల్కటూరు, మల్కాపూర్, బోపనారం, కుంచారం కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు అయ్యే అవకాశం కలుగుతుంది.